# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 02 ఏప్రిల్, 2026 పేజీలు : 06


## కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నకు మద్దతు ధర



2



# డబుల్ రోడ్ కలేనా..!

ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది..

ఒకపక్క పని పూర్తి.. మరోపక్క పెండింగ్..

పెండింగ్ పని పూర్తి చేయాలని స్థానిక ప్రజల, వాహనదారుల వేడుకోలు

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో మెయిన్ రోడ్ చిన్నదిగా ఇరకాటంగా ఉందని స్థానిక, మండల ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది ఉందని డబుల్ రోడ్ వేస్తే అందరికీ ఉపయోగంగా రవాణా సౌకర్యం సౌలభ్యంగా ఉంటుందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ కృషి పట్టుదలతో ముందుచూపుతో మండల కేంద్రంలోని మెయిన్ డబుల్ రోడ్డును వేయాలని అందుకు రోడ్డు పక్కన ఉన్న ఇండ్ల వారికి ఇల్లు కోల్పోయిన వారిని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఎవరికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావుకు సూచించగా వారు డబుల్ రోడ్డు పనులను త్వరితగతిన చేసుకుంటూ, వెళుతున్న తరుణంలో అప్పటికే రూపాయిలో పావుల వంతు పని తరువాయి 2లో...



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాలను ఆయన సందర్శించి వార్డులలో రోగులకు అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. మౌళిక వసతులు కల్పించాలని, వైద్యులు, సిబ్బంది సమయానుగుణంగా అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను కలెక్టర్ సందర్శించి వంటశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థినులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



2

## నాడైనా.. నేడైనా..
## అన్నింటా అగ్రగామి సిద్దిపేట

కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సిద్దిపేట పల్లెలకు వలస కార్మికులు

మాజీ మంత్రి హరీష్ రావు



# ఘనంగా హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** హనుమంతుడు భక్తి, శక్తి వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక అని ఆయన జీవితం మనుషులందరికి ఆదర్శప్రాయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల వీర హనుమాన్ దేవాలయం పరిదిలో గల హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు ధ్వంసం చేసిన నేఫథ్యంలో దేవాలయం పునర్మిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటీ సుమలత, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపిపిలు దేవానందం, గాయిత్రి పాండు, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు సుదీర్, రెడ్డి, వెంకన్న సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి , కౌన్సిలర్లు రాజు ,సంధ్య, లత రాజుకిషోర్ రెడ్డి, రాహుల్‌రెడ్డి నరసింహరెడ్డి నాగరాజు, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నడికూడలో డబుల్ రోడ్ కలేనా.!

(మొదటిపేజీ తరువాయి)

ఉండగానే ఎమ్మెల్యే, ఎంపీల ఎలక్షన్ కోడ్ రాగానే ఆ పని అక్కడి వరకు ఆగిపోయింది. ఇప్పటికీ ఆ పని ముందుకు సాగకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్లుగా కనిపిస్తుంది. ఒక సైడు రోడ్డు పని పూర్తికాగా మరో పక్క రోడ్డు పూర్తి కాకపోవడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే పక్కకు వెళ్లే పరిస్థితి లేదని కావున స్థానిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని డబుల్ రోడ్డు పని అయ్యేలా కృషి చేయాలని స్థానిక ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. ప్రజల సౌకర్యార్థం డబుల్ రోడ్డు పని పూర్తి చేస్తారని డబుల్ రోడ్డు కలను నెరవేర్చుతారని ఆశిద్దాం.

**డబుల్ రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలి..**

**దూరిశెట్టి వెంకటేష్**

**స్థానిక గ్రామస్తులు..**

నడికూడ మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణం ఒక పక్క కాగా మరోపక్క పెండింగ్ లో ఉండడం ద్వారా ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందిగా ఉంది.ఓ వాహనం వస్తే మరో వాహనం పక్కకు వెళ్లే పరిస్థితి లేదు.ఒకపక్క పూర్తి అయి మరోపక్క పూర్తికాక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్లుగా ఉంది.కావున ప్రజల సౌకర్యార్థం వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా కృషి చేయాలని ఆశిస్తున్నాను.

## ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను వెలికితీసి అర్హులైన పేదలకు పంచుతామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిమాండ్లతో కూడిన వినతిపత్రం స్థానిక తహశీల్దార్‌కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలియాబాద్ రెవెన్యూ శివారులో ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారుల అండదండలతో ఆక్రమించిన భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్లు ఇచ్చే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, మండల కార్యవర్గ సభ్యులు సుధాకర్, నాయకులు నూర్సిశ, పెద్ద రాములు, సత్తయ్య, జాఫర్, బుచ్చయ్య, శోభ, అలీషా, కనకయ్య, రజిత, యాదగిరి, నిర్మల, సుధాకర్, ఐలయ్య, సంతోష, అరుణ, రమ, విజయ, ధర్మ నాయక్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కార్మికుల కష్టాలను గాలికి వదిలిపెట్టిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధి పాలన సాగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. బుధవారం మండలంలోని పాలకుర్తి, బమ్మెర, ఎన్టీఆర్ నగర్, గోపాలపురం, కొండాపురం, వావిలాల గ్రామాలలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ఫ్లేకార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు బిక్షం, మండల కార్యదర్శి శ్రావణి, శోభ, విజయలక్ష్మి , మీనా, కుమార్, రాజు, సమ్మన్న, సమ్మయ్య, అశోక్, సోమచంద్రు, సందీప్, ఎల్లయ్య, సారయ్య, అబ్బాస్, ఉప్పలయ్య, సోమ య్య, తార, నాగమణి, పూలమ్మ పాల్గొన్నారు.

## నేడు గ్రామసభ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** పాకాల గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, గ్రామ సమస్యల పరిష్కారం, ముఖ్య నిర్ణయాల కోసం నేడు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పాకాల సర్పంచ్ తూడి అనూష యుగంధర్ రెడ్డి తెలిపారు. బుధవారం సర్పంచ్ మాట్లాడుతూ కావున గ్రామంలోని మహిళలు, పురుషులు, యువత, పెద్దలు అందరు తప్పనిసరిగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన విషయాలపై తమ అభిప్రాయాలు తెలియజేసి గ్రామ సభను విజయవంతం చేయాలన్నారు.

# గ్రామ శాఖలే విప్లవోద్యమానికి పునాది




**ప్రజాపక్షం/హసన్ పర్తి :** సమాజంలోని సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి సమ సమాజాన్ని స్థాపించడానికి గ్రామ శాఖల నిర్మాణమే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఇంటింటికి సిపిఐ సామాహిక విరాళాల సేకరణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సమాజంలో రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి కార్మిక కర్షక శ్రేయో రాజ్యాల స్థాపనకు ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమానికి ఆర్థికంగా హార్దికంగా సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో విరాళాల సేకరణ కు వ్యాపార వర్గాలు చిరు వ్యాపారులు అద్భుతంగా స్పందించి విరాళాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు, బికేయంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి విరాళాలు అందించిన ప్రజలకు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ మాసం మొత్తం మండలంలోని ప్రతి గ్రామంలో ఉంటుందని ప్రజలు ఇదే విధంగా ఆశీర్వదించి స్వాగతించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్,గోపు బుచ్చిరెడ్డి రేణిగుంట్ల రాజయ్య, రేణిగుంట్ల చిరంజీవి, నేదునూరి లక్ష్మీ నారాయణ, రామ్ చందర్, నేదునూరి స్వామి, గద్దం చంద్రమౌళి పాల్గొన్నారు.

# నాడైనా.. నేడైనా.. అన్నింటా అగ్రగామి సిద్దిపేట

**ప్రజాపక్షం/సిద్దిపేట :** కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సిద్దిపేటలో ఏ పల్లెల్లో చూసిన కాల్వల్లో గోదావరి నీళ్ళు గలగల పారుతున్నాయని మండుటెండల్లో సైతం చెరువులు మత్తడి దుంకుతున్నాయని పచ్చని పొలాలు కనబడుతున్నాయని కాళేశ్వరం ప్రాజెక్టు మనకు వరంలాంటిదని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో 300 మంది లబ్ధిదారులకు రూ.62 లక్షల 88 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న మీకు నా వంతు సహాయంగా ఉడుతా భక్తిగా ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్నానని అన్నారు. సిద్దిపేటలో ఇప్పటి వరకు 12,857 మందికి 41 కోట్ల 13 లక్షల ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. కాళేశ్వరం పుణ్యమా అని మండు ఎండల్లో సిద్దిపేట కాల్వల్లో పారు గోదావరి జలాల వల్ల నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 85వేల ఎకరాల్లో వరి సాగు చేశామని అన్నారు. ఒకప్పుడు బొంబాయి, దుబాయికి వలస పోయిన సిద్దిపేట నేడు ఇతర రాష్ట్రాలైన బీహార్, చత్తీస్‌ఘడ్, కూలీలకు ఉపాధి చూపుతుందని అన్నారు. వ్యవసాయంతో పాటు పిల్లలకు ఉపాధి కోసం మిట్టపల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌లో కొన్ని పరిశ్రమలు తెచ్చామని సిద్దిపేట ఐటీ పార్కు ద్వారా ఇప్పటి వరకు 600 మంది చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించగలిగామని అటు వ్యవసాయం, ఇటు ఉపాధి, మరోవైపు ఐటీ రంగం ఇలా అన్ని రంగాల్లో సిద్దిపేట ముందు వరుసలో నిలిపామని తెలిపారు.

# గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

టిపిసిసి ఉపాధ్యక్షురాలు

ఝాన్సీ రాజేందర్‌రెడ్డి




**ప్రజాపక్షం/తొర్రూరు :** గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని అమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన అంశంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఓటమి కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నకు మద్దతు ధర

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న లను విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి,చిట్యాల మండల కేంద్రాలలో ఉన్న పి.ఏ.సి.ఎస్ ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తమ పంటలను దళారుల వద్ద అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని, తద్వారా రైతుల ఆదాయం పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండీ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ఆకుతోట కుమారస్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి అంగడి వేలం రూ.50.51 లక్షలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి అంగడి నిర్వహణ కోసం 202627 సంవత్సరానికి గాను గ్రామ పంచాయితి కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన బహిరంగ అంగడి వేలం పాటలో నల్గొండ జిల్లా నార్కట్‌పల్లికి చెందిన తెల్సూరి నర్సింహా రూ. 50.51 లక్షలతో అంగడిని దక్కించుకున్నాడు. 2025–26 సంవత్సరానికి గాను రూ.52.93 లక్షలు రాగా, గత సంవత్సరం కంటే అంగడి ఆదాయం ఈ సారి రూ.2.42 లక్షలు తగ్గింది. తెలంగాణలోనే పేరుగాంచిన గొర్రెలు, మేకలు విక్రయించే అంగడిని మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించారు. అంగడి నిర్వహణకు 1 ఏప్రిల్ 2026 నుండి 31 మార్చి 2027 వరకు కాల పరిమితి ఉంటుంది. వేలంపాట కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం ఉమారాణి, ఉపసర్పంచ్ ద్వావర యాకయ్య, పంచాయితి కార్యదర్శి కొయ్యడ బాలకిషన్ గౌడ్, కారోబార్ హజ్మత్, శేఖర్, రవి, పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గుట్టపై ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుట్టపై నిర్మాణంలో కొనసాగుతున్న ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలను భక్తి భావంతో నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం అయిన ఉత్తర నక్షత్రం సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి శ్రీపాద ఆంజనేయులు నేతృత్వంలో స్వామి వారికి పుష్పాలు, పండ్లతో విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, మాజీ సర్పంచ్ మధుసూదన్, సోమేశ్వర, దయానంద్, యాకన్న, అనిల్, రాజు, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/జనగామ :** జనగామ పట్టణంలోని నారాయణ స్కూల్ ఈ కిడ్స్ విభాగంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోన్ డీజీఎం రిజ్వాన ఇమ్రాన్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డీ హెడ్ సంగీత హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులకు క్యాప్ గౌన్ ధరింపచేసి పట్టభద్రులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సాయికృష్ణ, శిరీష, శ్యా మల వైస్ ప్రిన్సిపల్స్ శ్రీలేఖ, రేణుక, అకాడమిక్ డీన్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పాస్టర్ల కమిటీ



**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో బుధవారం ములుగు జిల్లా పాస్టర్స్ ఫలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్నా అన్ని చర్చిల పాస్టర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మంగపేట మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు మండల పాస్టర్ల కమిటీ అధ్యక్షులుగా సంపత్ ఉపాధ్యక్షులుగా కృపనిది ట్రెజరర్ గా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ నాలి దాస్, జాయింట్ సెక్రటరీ జాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లాజర్ జోసఫ్ ని ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు క్రీస్తుదాస్ అయ్యగారు, నూతన కమిటీ కోసం ప్రార్ధన చేసి నియామక పత్రంం నూతన కమిటీకి అందజేశారు.

## సిగరెట్లు, గుట్కాలు అమ్మితే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** స్కూల్స్‌కు దగ్గరలో సిగరెట్లు గానీ, నిషేధిత పొగాకు సంబంధిత గుట్కాలు అమ్మడం చట్టరీత్యా నేరమని, అమ్మినచో కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తరిగొప్పుల స్కూల్‌కు దగ్గరలో ఉన్న కిరాణా షాపులను తనిఖీ చేయగా సిగరెట్లు, గుట్కాలు అమ్ముతున్నందున అట్టి షాపులు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు పుప్పాల లక్ష్మి, జంగిలి రవిలపై కేసు నమోదు చేసిన ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

# గూడూరుకు ప్రత్యేక నియోజకవర్గం డిమాండ్

### అఖిలపక్ష సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు మండల కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో గూడూరు నియోజకవర్గ ఏర్పాటు అంశంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గూడూరు నిచోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య నాయకలు మాట్లాడుతూ ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న డిలిమిటేషన్ (నియోజకవర్గల పునర్విభజన) బిల్లును స్వాగతించారు. ఈసందర్భంగా వారు మాత్రమే మాట్లాడుతూ గూడూరు ప్రాంతం 1909 నుంచే పాత తాలుకా సమితి కేంద్రంగా చరిత కలిగి ఉందని గతంలో పరిపాలనా కేంద్రంగా సేవలందించిన ప్రాధాన్యత ఉన్న ప్రాంతమని గుర్తుచేశారు. అన్ని రకాల అర్హతలు ఉన్న గూడూరు ను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గూడూరు కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు కోసం గ్రామ పంచాయతీ స్థాయిలతో తీర్మానాలు ఆమోదించడంతో పాటు విస్తృతంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సమావేదవంలో నిర్ణయించారు. అఖిలపక్ష సమావేశం అనంతరం గూడూరు మండల తహశీల్దార్ (ఎంఆర్ఓ)కు నియోజకవర్గ ఏర్పాటు కోసం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో జేఏసి కన్వీనర్ మేరెడ్డి సరేందర్, రణధీర్ శ్రీపాల్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కత్తిస్వామి, మాజీ జడ్పీటీసీలు మహమ్మద్ ఖాసీం, సుచిత్ర, అయిన బోయి సమ్మక్క కొమ్మలునాయక్ రమేష్ నాయక్ గోపన్న నూకల ఉపేందర్ వీరస్వామి మోతిలాల్ పింగిలిశ్రీనువాస్ చంటి స్వామి, కంకటి ఉపలయ్య, జలగం సంపత్‌రావు, బ్రహ్మచారి, సైదులు, ఏకాంబరం, మాజీ సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ టీఆర్ఎస్ బీజేపీ ఎంసీపీఐ(యు), సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసి సీపీఎం పార్టీల నాయకలు తదితరులు పాల్గోన్నారు.

# సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఆలోచించాలి



**ప్రజాపక్షం/గూడూరు :** యువత తమ సృజనాత్మకతను బయటికి తీసేందుకు వినూత్నంగా ఆలోచించాలని డివిస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో యువత ప్రతిభకు ప్రతీకగా నిలిచే విధంగా షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబంది.గ్రామీణ ప్రాంతాల నుంచి సినిమా రంగంలోకి అడుగుపెడుతున్న యువతకు ఇది ప్రేరణగా నిలిచింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా వివేక్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న సృజనాత్మక ఆలోచనలను అభినందించారు ప్రస్తుతం డిజిటల్ మీడియా విస్తృతమవుతున్న నేపథ్యంలో యువత తమ ప్రతిభను వినూత్నంగా ప్రదర్శించేందుకు షార్ట్ ఫిలింలు మంచి వేదికగా మారాయని ఆయన పేర్కొన్నారు. గూడూరు మండలానికి చెందిన జాటోత్ సుమన్ స్వయంగా షార్ట్ ఫిలిం నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రత్యేకంగా నిలిచింది. సినిమా రంగంలోకి అడుగు పెట్టడమే కాకుండా స్వతంత్రంగా నిర్మాణ బాధ్యతలు చేపట్టడం అతని కృషి పట్టుదలకు నిధర్శినమని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు.ఈసందర్భంగామాట్లాడిన డాక్టర్ వివేక్ యువత సాయాజిక భాధ్యతతో కూడిన కంటెంట్‌ను రూపోందించి సమాజంలో మార్పుకు దోహదపడాలని సూచించారు.జాటోత్ సుమన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట నాయకలు భూక్య శ్రీకాంత్ బానోత్ దేవేందర్ శివ వర్మ ఎర్ర దిలీప్ రెండ్ల సంతోష్ పాల్గోన్నారు.

# చౌటుపర్తిలో స్వయం పరిపాలన దినోత్సవం




**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చౌటుపర్తి గ్రామ ఎంపియూపిఎస్ పాఠశాలలో విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవంఅత్యంత ఘనంగా క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి,పాఠశాల నిర్వహణను బోధనా కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా, సమర్ధవంతంగా చేపట్టారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత పట్ల అవగాహన పెంపొందించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడెం రాజేందర్ బాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో జరిగిన ఈ స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉపాధ్యాయ బృందం ఎంతో సమన్వయంతో సమిష్టి కృషితో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎ, పిఆర్సిని వెంటనే విడుదల చేయాలి




**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పెండింగ్‌లో ఉన్న డిఎ, పిఆర్సిని ప్రకటించి వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ నిరుపతి డిమాండ్ చేసారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అమలు చేయాల్సిన పిఆర్సి, డిఎలను విడుదల చేయకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వం హయాంలో ఉపాధ్యాయ రంగాలు పోరాటాలు నిర్వహించాయని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యారంగ విషయాలను పొందుపరిచారని అన్నారు. అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన బెనిఫిట్స్ సంవత్సరాల తరబడి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఎప్పటికప్పుడు పెండింగ్ పిఆర్సి,డిఏను విడుదల చేయాలని అన్నారు.

**డిటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక**

రాష్ట్ర కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ఎన్నికల అధికారి నిర్వహణలో డిటిఎఫ్ మండల శాఖ ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సారంగపాణి, ప్రధాన కార్యదర్శి,కవిత, శ్రీధర్, జి సాయి, కార్యదర్శులుగా ఆర్ తిరుపతి రెడ్డి, మొండయ్య,సులోచన,ఎం ఎర్రయ్య,డిస్ట్రిక్ట్ కౌన్సిలర్‌గా బి తిరుపతి రెడ్డి,బి ప్రభాకర్ రెడ్డి, ఈ వీరేశం,రజిత,ఎం మధు,డి శంకరయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గామిన్వాజ్ అలి, సభ్యులుగా ఆంజనేయులు, హరీష్, తిరుపతి రెడ్డిలను ఎన్నుకున్నారు. సందర్భంగా ఎన్నికల అధికారి ప్రభాకర్ రెడ్డి నూతన కమిటీతో ప్రమాణం చేయించి మాట్లాడారు ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టాలని అన్నారు.

## మహనీయుల ఆశయాలను స్మరించుకుందాం



**ప్రజాపక్షం/గూడూరు:** ఏప్రిల్ మాసంలో జన్మించిన సామాజిక విప్లవకారుల దేశభక్తులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి ఆశయాలను చాటిచెప్పాలని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నింది రామయ్య పిలుపునాచ్చిరు.బుధవారం గూడూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ గమనాన్ని మార్చిన మహనీయులు జ్యోతిరావు పూలే ఛత్రపతి శివాజీ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను మహబూబాబాద్ జిల్లా వ్యాప్తింగా ముఖ్యంగా గూడూరు మండలంలో విజయవంతం చేయాలని కోరారు.

## కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి



**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని పటాన్ తండ, కొత్తగూడెం, సోమ్లతండ, కాట్రపల్లి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన గుగులోతు హరిలాల్, వాసం వీరలక్ష్మి, మజ్జు నాయక్, పోషాల చంద్రశేఖర్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు పార్టీ పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**అనారోగ్యంతో ఉన్న నాయకులకు పరామర్శ**

అనంతరం, మండలంలోని సపావత్ తండకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ సపావత్ కిషన్, తీగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రంగరాజు శ్యామ్ సుందర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని ప్రత్యేకంగా కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల ఆలయం బోర్డు డైరెక్టర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి అధ్యర్యంలో బుధవారం తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దుర్గం శివప్రసాద్ ,బోడ శివయ్య అధ్యక్షతన నూతనంగా భద్రాచలం శ్రీ కొండండ రామాలయం బోర్డు డైరెక్టర్ గా నియామకం అయినా పూజారి లక్ష్మి నర్సయ్య రాజకీయ వారసుడు పూజారి సురేందర్ బాబుకి వారి స్వగ్రామం తిమ్మంపేటలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, మంగపేట అంబేద్కర్ విగ్రహం దాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్,డివిజన్ అధ్యక్షులు బాసారి కాని హరికృష్ణ మండలం ప్రధాన కార్యదర్శి మండల నాయకులు దాసరి ఎల్లన్న మైప లాలయ్య, బోడ బొర్రయ్య, బాసారికారి నాగార్జున్,పుల్లూరి తిరుపతి,గోనె నాగేష్ దాసరి బుజ్జి, గోమసు నర్సింహారావు, గడల శ్రీకాంత్, గోమాసు లక్ష్మీనారాయణ, బొంబోతుల మురళి పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని, ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సుభాష్ రావు, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బాలకిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నర్సింలు, విట్టల్, చంద్రశేఖర్, వీరన్న, నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే పిల్లుట్ల కార్యక్రమం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ ఆధ్వర్యంలో నమస్తే పిల్లుట్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించి చెప్పడం జరిగిందన్నారు. అలాగే వచ్చే పథకాలకు సరైన లబ్ధిదారులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నగేష్, గ్రామకమిటి అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

శెట్టిపెల్లి సత్తిరెడ్డి

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాల్గు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపెల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని సిఐటీయూ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా తీసుకొస్తున్న లేబర్ కోడ్‌తో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే పాత పద్ధతినే పునరుద్ధరించి కార్మికులకు వర్తించే హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్, సిఐటియు నాయకులు తాడూరి మహేందర్, మల్లేశం, కనుకయ్య, నర్సింహులు, రాజు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్దాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేస్తున్నట్లు విమర్శించారు. 'సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. అధికారులతోనే గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు హామీ ఇచ్చిన విధంగా వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా వర్తింప చేయాలని, 24 గంటల నాణ్యమైన విద్యుత్, విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇవ్వాలని, నిరుద్యోగులకు భృతి చెల్లించాలని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, దళిత కుటుంబాలను ఆదుకోవాలని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ విధానాలతో రాష్ట్రం అప్పుల పాలు అయిందని, పాలన అస్తవ్యస్తంగా మారిందని, గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని తెలిపారు. ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టాలని వివరించారు.

# ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిపై.. కాటా సవాల్



**ప్రజాపక్షం / పటాన్‌చెరు :** గురువారం 10 గంటలకు బీరం గూడ శివాలయంలో పసుపు బట్టలతో ప్రమాణం చేద్దాం రా.. అని నువ్వు నీతిమంతుడివైతే రావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిపై కాటా సవాలు విసిరారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కాటా శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. హరీష్‌రావు స్క్రిప్ట్ మాట్లాడుతూ అక్రమ భూ కబ్జాలు వేల కోట్ల అవినీతి చేస్తున్నారని మండిపడ్డారు. గూడెం మహిపాల్‌రెడ్డి స్థాయి గురించి మాట్లాడం తప్ప, హరీస్‌రావు స్క్రిప్ట్‌తోనే మాట్లాతారు. 62,64,65,178,453, సర్వే నెంబర్లలో అక్రమ ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారు. రెండు లక్షల జీతంతో వేల కోట్ల ఆస్తులు ఏలా సంపాదించారు అని ప్రశ్నించారు. కాట కుటుంబం చరిత్ర కలిగినది, ఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలిచామని హెచ్చరించారు. కెసిఆర్‌తో మంచి సంబంధాలు సవాలు ,ప్రమాణం, బీరం గూడ శివాలయంలో పసుపు బట్టలతో ప్రమాణం చేద్దాం అని కార్యకర్తలు లేకుండా దేవుడు నిర్ణయిస్తాడు చైర్మన్ పదవికి డబ్బులు తీసుకున్నావా అని నిరూపించమని నిలదీశాడు. నా సర్పంచ్ పదవి గూడెం, హరీష్‌రావు తీసేశారు. రెండు సంవత్సరాల్లో అవినీతి బయటపెడతా పార్కులు భూములు కబ్జా చేసిన చరిత్ర నీది అని ఎద్దేవా చేశారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి వినతి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** కేంద్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న నియోజకవర్గాల పెంపులో భాగంగా అల్లాదుర్గం మండల కేంద్రంగా నూతన నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ న్యూఢిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సంఘం అధ్యక్షుడు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండల చుట్టుపక్కల ప్రాంతాల మండలాలకు సమాన దూరంలో ఉండి, పరిపాలనపరంగా అనువుగా ఉండడమే కాకుండా, సబ్ డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందని అన్నారు. సివిల్ కోర్ట్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్, సీఐ, నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయాలు ఇక్కడ కొనసాగుతున్నాయని, 161 జాతీయ రహదారి ప్రక్కన ఉండడం వల్ల వేగంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని పేర్కొన్నారు, అల్లాదుర్గం నియోజకవర్గ కేంద్రంగా రేగోడు, పెద్ద శంకరంపేట మండలాలను కలుపుకొని అల్లాదుర్గం అసెంబ్లీ నియోకవర్గం చేసేలా కృషి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బసవరాజ్ పటేల్ తదితరులున్నారు.

# ఘనంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కొడిపల్లి :** కొడిపల్లి గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగుల భూమయ్య పటేల్ ,సర్పంచ్ కృష్ణ గౌడ్ టీం సభ్యులు మండల కేంద్రమైన కొడిపల్లి లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కృష్ణ గౌడ్ టీం సభ్యులు మాట్లాడుతూ సర్పంచ్ కృష్ణ గౌడ్ సర్పంచిగా గెలుపొందిన అనతి కాలంలోనే కొడిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నాడని రాబోయే రోజుల్లో కొడిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేస్తూ ప్రజల మన్ననలను పొందుతూ ఉన్నత స్థానాలకు చేరాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ వార్డు సభ్యులు లక్ష్మి శరత్ కుమార్, మురళి నాయక్, యువనేత చంద్రం మనోహర్ గౌడ్, కిషోర్ గౌడ్, నాయకులు పుండరీకం గౌడ్, వెంకటేశం గౌడ్, కృష్ణ గౌడ్ టీం సభ్యులు బచ్చలి నాగరాజు, మల్లేష్, తిరుమలేష్, రమేష్, అశోక్ నాయి, సురేష్, శివమణి, అనిల్, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక వేలం పాట కైవసం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామంలో గత వారం రోజుల క్రితం అక్రమ ఇసుక నిల్వ ఉన్న సమాచారం మేరకు ఎమ్మార్వో శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైడ్ చేసి సీజ్ చేయడం జరిగింది. ఆ ఇసుక దంపులను బుధవారం రోజున గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వేలంపాట నిర్వహించగా 44 ట్రిప్పుల గాను 88 వేల రూపాయల వేలంపాట ప్రారంభించగా అందుకు అత్యధికంగా లక్ష 46 వేల రూపాయలు వేలం పాటలో ఇసుక దంపును మంచు శ్రీకాంత్ కైవసం చేసుకోవడం జరిగిందని ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు. అందుకు గాను ఈరోజు 36 వేల రూపాయలు అడ్వాన్స్ చెల్లించడం జరిగిందని మిగిలిన డబ్బులు రెండు రోజులలో మొత్తం చెల్లించిన పిదప ఇసుకను అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత మధుసూదన్ రెడ్డి, ఆర్ఐ ప్రీతి, కానిస్టేబుల్ నవీన్, రాకేష్, పెంటయ్య, స్వామి, నర్సింలు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాయంపేటకు ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గురువారం రామాయంపేటలో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరి రంగరాజాకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పట్టణంలోని బైపాస్ సమీపంలో గల హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్లో మున్సిపాలిటి, మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనంపల్లి కుటుంబ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజాకిషన్ తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని సీతా నగర్ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య భార్య ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని బుధవారం రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు అంజి యాదవ్, మాజీ సర్పంచులు, బేతయ్య, బలరాం రెడ్డి, నాయకులు లతీఫ్ తదితరులున్నారు.

## మెదక్ జిల్లాలో గ్యాస్ కొరత లేదు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎల్ పిజీ గ్యాస్ ఏజెన్సీ లో ఎటువంటి గ్యాస్ కొరత లేదని జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో 16 గ్యాస్ ఏజెన్సీ ల్లో రోజుకు సగటున 3200 సిలిండర్లు బుకింగ్ అవుతుండగా, వినియోగదారులకు 100 శాతం గ్యాస్ డెలివరీ రోజువారీగా కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌పిజి డీలర్ల గోదాములలో 3500 సిలిండర్లు అందుబాటులో ఉండగా, అదనంగా 6179 సిలిండర్లు ట్రాన్సిపోర్ట్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో ఎక్కడా గ్యాస్ కొరత లేకుండా సరఫరా జరుగుతుందని వివరించారు. టిఫిన్ సెంటర్స్, రెస్టారెంట్, వాణిజ్య వ్యాపారస్తులు తమ యొక్క షాప్ లలో కమర్షియల్ సిలిండర్స్ మాత్రమే ఉపయోగించాలని సూచించారు.. డొమెస్టిక్ సిలిండర్స్‌ను ఉపయోగించినట్లయితే వారిపై 6ఎ చట్టం కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులకు బీడి స్కాలర్ షిప్స్

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్ లో చదువుతున్న 38 మంది విద్యార్థులకు బీడి స్కాలర్ షిప్స్ రావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. పద్మారెడ్డి తెలిపారు. పాఠశాలలో ఇంత మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు ఎ. అర్జున్, ఎమ్. కుమారస్వామిల కు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని భవిష్యత్తులో చదువులో ప్రతిభ పురస్కారాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కన్న యాదమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదు

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్




**ప్రజాపక్షం / సంగారెడ్డి :** సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 294/2లో సుమారు 3 ఎకరాల 20 గుంటల అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం చెలరేగింది. ఈ భూమిని టీజీఐఐసి పేరుతో కుసమ్ కుమార్ అనే వ్యక్తికి కేటాయించనట్లు సమాచారం వెలుగులోకి రావడంతో విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ సమస్యలను ఎమ్మెల్యే చింత ప్రబాకర్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించారు. బాదితుడు గత 50 సంవత్సరాలుగా ఆ భూమని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నడని ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సరైన పరిహారం చెల్లించకుండా అధికారుల చర్యలు అన్యాయమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పోలీసుల సహకారంతో బాదితుడిని భయబ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం సాగులో ఉన్న కంది పంటను ద్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రైతు జీవనాదారాన్ని దెబ్బతిసే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై బాదితుడు ఇప్పటికే హై కోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. గతంలో ఎపిఐఐసి ద్వారా ఈ భూమిని ఇతరలకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని ప్రస్తుతం టీజిఐఐసి ద్వారా కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వస్తున్న సమాచారం అనుమానాలకు తావిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం వ్యవహారాంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని అత్యంత గంభీరంగా పరిగణించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాసి పూర్తి వివరాలు వెల్లడించారు. అక్రమ భూమి కేటాయింపుపై తక్షణ విచారణ జరిపి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని బాదిత రైతుకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా భూమి స్వాదీనం కేటాయింపుల విషయంలో చట్టబద్ధమైన విదానాలను తప్పనిసరగా పాటించాలని అదికారులకు సూచించారు. బాదిత రైతుకు సరైన పరిహారం ,హక్కుల పరిరక్షణ చేయాలని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాను నా నియోజకవర్గంలో ఎవరికైనా అన్యాయం జరిగితే చూస్తూ ఉరుకునే ప్రసక్తి లేదు అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ముస్సిపల్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## బిఆర్ఎస్ నాయకుడు సంతోష్ గుప్త



**ప్రజాపక్షం /గజ్వేల్ :** మున్సిపల్ పరిధిలో ఆరు నెలలుగా 40 మంది సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడంతో బిఆర్ఎస్ నేత సంతోష్ గుప్త స్పందించారు. జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది ఆయనను కలిసి తమ గోడును వెళ్లబోసుకోగా, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. అలాగే మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మబాయి నర్సింగ రావులు వారికి వేతనాలు చెల్లించే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. ఆరు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మానవీయ కోణంలో ఆలోచించి న్యాయం చేయాలని కోరారు. గతంలో అధికారులు చేసిన పరిపాలనా పరమైన తప్పిదాలకు అమాయక సిబ్బందిని బలి చేయడం తగదని స్పష్టం చేశారు. అవసరమైతే కౌన్సిల్ సభ్యులందరూ కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని చెప్పారు. భవిష్యత్తులో వేతనాల విషయంలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా సిడిఎమ్ఏ డిపార్ట్‌మెంట్ నుండి స్పష్టమైన మార్గదర్శకాలు అందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, కార్మికుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం, మున్సిపల్ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి వేతనాలు విడుదల చేయాలని వివరించారు.

# ఆశ్రమ నిర్మాణ పనుల పరిశీలన



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించారు. అదే విధంగా బాల రక్షాభవన్, సఖి కేంద్రం పిల్లల సంక్షేమ కేంద్రం ప్రానామ్ డే కేర్ సెంటర్ , శిశు గృహ శ్రవణ గ్రంథాలయం సందర్శించి అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేతో సరిహద్దు సమస్యలకు పరిష్కారం




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** భూ రీ సర్వేతో భూ సరిహద్దు సమస్యలను పరిష్కారం లబిస్తుందని తహసీల్దారు నిర్మల పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గొల్లపల్లిలో భూ రిసర్వేపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై ఆమే మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రి సర్వేకు జిల్లాలో 22 గ్రామాలు ఎంపిక చేసినట్లు తెలిపారు. జగదేవ్‌పూర్ మండలంలో గొల్లపల్లి గ్రామం భూ రీ సర్వేకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామంలోని 1,722 ఎకరాలను కమతాల వారిగా సర్వే చేసి ఆయా రైతులకు సర్వే నంబరును కేటాయించనున్నట్లు తెలిపారు. ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత నిజాం పాలనలో చేసిన సర్వే ఆధారంగానే భూముల క్రయవిక్రయాలు జరుగుతున్నందున భూ హద్దుల విషయంలో సమస్యలు తలెత్తుతున్నందున వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం మళ్లీ భూ సర్వే చేయడం శుభపరిణామం అన్నారు. జిల్లా భూ సర్వే ఎడి మాట్లాడుతూ భూ సర్వేను రెండు మూడు రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కమతాల వారిగా భూ సర్వే నిర్వహిస్తున్నందున రైతులు తాము సాగు చేస్తున్న భూముల సర్వేకు వచ్చే సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, స్థానిక సర్పంచ్ మహేష్ , మాజీ సర్పంచ్ మహేందర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రేగోడులో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/రేగోడ్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా రాయికోడు టిపిసిసి మెంబర్ మున్నూరు కిషన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులు23 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాజేందర్ పాటిల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు చోటు మియా పీరియానాక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# మన వాహనం మన ఇసుక వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మన వాహనంమన ఇసుక విధానం ద్వారా ఇసుక బుక్ చేసుకోవాలని సీఇఓ ఎల్లయ్య సూచించారు.బుధవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతు మంజీర నది నుండి, ఇతర జల వనరుల నుండి ఇసుక తీస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అవసరమైన వారు బుక్ చేసుకొని డబ్బులు చెల్లిస్తే, ఇంటి వద్దకు ఇసుక వస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎల్పీఓ సురేష్ బాబు, తహాశీల్దార్ సతీష్, ఎంపిడిఓ విష్ణువర్ధన్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.10.72 లక్షలకు కల్లకల్ తై బజార్ కైవసం




**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** కల్లకల్ గ్రామ తై బజార్ ను వేలం పాటలో పది లక్షల 72 వేల రూపాయలకు చీర్ల ఇంద్రసేన యాదవ్ కైవసం చేసుకున్నారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కల్లకల్ గ్రామంలో బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను తై బజార్ బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఎంపిఒ శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులతో కలిసి నిర్వహించారు. గ్రామానికి చెందిన పదిమందికి పైగా వ్యక్తులు వేలం పాటలో పాల్గొనేందుకు ఒక్కొక్కరు 10వేల రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించారు.పంచాయతీ కార్యదర్శి ప్రియాంక లక్ష రూపాయలతో వేలం ప్రారంభించగా, గ్రామస్తులు వేలం పాటలో పోటీపడి మరి వేలం పాడారు. తై బజార్ దక్కించుకునేందుకు నువ్వా నేనా అన్నట్లుగా వేలం కొనసాగింది. చివరగా చీర్ల ఇంద్రసేన యాదవ్,బొల్లాబోయిన మధు యాదవ్ ల మధ్య పోటాపోటీ జరగగా ఇందులో అ త్యధికంగా చీర్ల ఇంద్రసేన యాదవ్ పది లక్షల 72 వేలకు పాట పాడి వేలమును కైవసం చేసుకున్నాడు. అనంతరం ఇంద్రసేన యాదవ్ కు సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శిరీష ప్రసూతి నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడంతో ఆమెకు అత్యవసరంగా ఏ నెగటివ్ రక్తం అవసరమని డాక్టర్లు తెలియజేశారు. దీంతో కుటుంబసభ్యులు సోమవారం సోషల్ మీడియాలో ఏ నెగటివ్ రక్తం అత్యవసరం అని మెసేజ్ పోస్ట్ చేయడంతో, బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సుంకరి కృష్ణ స్పందించి తనది ఏ నెగటివ్ రక్తం అని రక్తదానం చేస్తానని కుటుంబస్తులకు సమాచారం ఇవ్వడంతో మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నేరెళ్ల శిరీషకు రక్తదానం చేశారు. ఉపాధ్యాయుని ఉదారత పట్ల కుటుంబ సభ్యులు అభినందించి, ధన్యవాదాలు తెలియజేశారు.

# కుక్కల దాడిలో లేడికి గాయాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలం పరిధిలో గల వెంకట్రావుపేట్ గ్రామ శివారులో ఊరకుక్కల దాడిలో లేడికి గాయాలు గమనించిన గ్రామస్తులు వెటర్నరీ డాక్టర్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన వెటర్నరీ డాక్టర్ రాజు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన లేడికి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.

# జనగణన, ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/టేక్మాల్ :** జనగణన మొదటి విడతలో భాగంగా చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తహసిల్దార్లను ఆదేశించారు. బుధవారం ధవారం మం డల కేంద్రంలో ఇండ్ల గణన ఏర్పాట్లను ఆమె పరిశీలించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనగణన మొదటి దశలో నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను వచ్చే నెల మే 11 నుండి జూన్ 9 వరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను సూచించారు. ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పనలో భాగంగా, ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, గరిష్టంగా 300 ఇండ్లు లేదా 800 జనాభా ఉండే విధంగా బ్లాకులను రూపొందించాలని తెలిపారు. ఈ ప్రక్రియను సీ ఎం ఎం ఎస్ పోర్టల్ ద్వారా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఉండేందుకు అ వసరమైన సూచనలు, సలహాలు అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తులసిరామ్ ఎంపీడీవో రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండల పరిధిలోని గొల్ల కుంట తండా పంచాయతీ కార్యదర్శి పై బుధవారం ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖరకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విస్లావత్ గోపాల్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీన గ్రామపంచాయతీ ముందు గ్రామసభ పెట్టారని, గ్రామంలో చాటింపు చేయకుండా, దండోరా వేయకుండా ఎవరికి సమాచారం లేకుండా గ్రామ సభ నిర్వహించారని ఆరోపించారు. అలాగే ఇష్టానుసారంగా కార్యదర్శి వ్యవహరిస్తున్నారని అధికారులు విచారించి కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఆర్పీలు అవినీతికి పాల్పడితే సహించేది లేదు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఆర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పేదల సొంతింటి కలలను ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందని ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోని కడమండ తిరుపతి వనజ దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించగా ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు పార్టీలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని అందులో భాగంగానే గతంలోనైనా, ఇప్పుడైనా ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల సొంతింటి కలలను నిజం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమ సుజాత, గ్రామ ఉప సర్పంచ్ ముత్యాల స్వామి, మాజీ ఉప సర్పంచ్ బేరా కిషోర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉద్దేశించినహెచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్‌పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. పెగడపల్లి సర్పంచ్ ఓరుగుల అరుణ శ్రీనివాస్‌మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌బుర్ర రాములు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిడాక్టర్ డి నరేష్‌మాట్లాడుతూ క్యాన్సర్ నివారణలో ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మొకినపెల్లి గోపాల్, రమేష్ నాయక్, మ్యాకల అంజమ్మ మల్లయ్య, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, అజ్మీర అంజి నాయక్, కాంగ్రెస్ నాయకులు ఐలేని వంశీధర్ రావు, కడారి తిరుపతి, రవి నాయక్, మూల రామ్ రెడ్డి, తడగొండ కొమురెల్లి పిహెచ్‌సీ వైద్య సిబ్బంది జయశీల, జాల శ్రీకాంత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు లేని రాష్ట్రమే తమ లక్ష్యం: డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డి మందును నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ప్రముఖ వైద్యుడు, వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయం వేలాది మంది రైతుల ప్రాణాలను కాపాడడంలో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. పారాక్వాట్ విషానికి సరైన విరుగుడు లేకపోవడం వల్ల ఎంతో మంది అమాయక రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఈ నిషేధంతో అటువంటి విషాదాలకు ఇకపై తావుండదన్నారు. పారాక్వాట్ దుష్ప్రచారాలపై తాము చేస్తున్న పోరాటాన్ని గుర్తించి శాసనసభ వేదికగా తీర్మాణం పంపిస్తామని ప్రకటించడం సంతోషదాయకమన్నారు. అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పారాక్వాట్ అమ్మకాలను పూర్తిగా నిలిపివేసి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఆర్‌ఏసిపి డాక్టర్ ప్రతాప్, డాక్టర్ గోవింద్ యాదవ్, గాయకుడు శంకర్ తదితరులున్నారు.

# నేడు నగరవ్యాప్తంగా డివిజన్ సభలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నగరవ్యాప్తంగా వార్డు (డివిజన్) సభలను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, సానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సభ నిర్వహణకు చేపట్టాల్సిన ప్రణాళిక, చేయాల్సిన ఏర్పాట్లు, జనసమీకరణ, ముఖ్య అతిథుల ఆహ్వానం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వార్డు సభల నిర్వహణపై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వార్డు సభల నిర్వహణకు నగర పాలక సంస్థ నుంచి ఇంచార్జి అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ల సహకారం, సమన్వయంతో వార్డు సభలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట టెంట్లు, చైర్ల, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉదయం 10 గంటలకు వార్డు సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సభల అజెండాను ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకుని ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించాలన్నారు. ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్ తదితర వివరాలను సభలో వివరించాలన్నారు. వార్డు సభలో ప్రజల నుంచి ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియొద్దీన్, వేణు మాధవ్, ఎంహెచ్‌వో, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

### బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**మున్సిపల్ బడ్జెట్ సమావేశం చూసిన తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ నగర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు మేయర్ పది ఇస్తే కేంద్రం నుంచి సంవత్సరానికి రూ.200 కోట్లు నిధులు తెస్తానని, నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన బండి సంజయ్ బడ్జెట్‌లో కేంద్రం నుంచి వచ్చే నిధులను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారుల పాలనలో రూపొందించిన బడ్జెట్‌ను కాపీ పేస్ట్ చేసి పెట్టారన్నారు. బడ్జెట్‌లో నిధులను ఎలా సమీకరిస్తారో పేర్కొనలేదన్నారు. పండుగలకు పెట్టే ఖర్చులను తగ్గించిన బిజెపి పాలకవర్గం అవసరం లేకున్నా నియమించిన ఉద్యోగులు, వారు వాడుతున్న వాహనాల వృధా ఖర్చులు తగ్గించాలన్నారు. 18 వేల ఇండ్లపై పెంచిన ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గించాలన్నారు. ప్రజలపై పన్నుల భారం వేయొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ పార్టీ కార్పొరేటర్లు కుక్కలు, కోతుల బెడద గురించి నిరసన తెలపడం శోచనీయమన్నారు. అక్రమ కట్టడాల పేతో నోటీసులిచ్చి కాంగ్రెస్, బిజెపి కమీషన్ల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. డంప్‌యార్డు తరలించడం, నగర అభివృద్ధి తనతో సాధ్యం కాదని బండి సంజయ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆదాయానికి అనేక మార్గాలున్నా ఇంటి పన్ను పెంచి వసూళ్లు చేయడం దారుణమన్నారు. మాజీ కార్పొరేటర్ కచ్చు రవి, నాయకులు బండ శ్రీకాంత్, రాజకుమార్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్, వాజిద్, గంగాధర చందు, ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, మంతెన కిరణ్, గూడెల్లి రాజ్ కుమార్, నారదాసు వసంతరావు, సత్తినేని శ్రీనివాస్, విద్యాసాగర్, నవీన్, రేణుక తదితరులున్నారు.

## జనగణన విధులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించాలి

### తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్



**ప్రజాపక్షం/గార్ల :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబట్టబోతున్న 2027 జనగణనకు కేటాయించే సిబ్బందిని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా నియమించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్ గార్ల మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యలయంలో డిప్యూటీ తహసీల్థార్ శ్రీరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు పాపావత్ యాదగిరి ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాలాజీలు మాట్లాడుతూ జనగణనకు ఉద్యోగుల సీనియారిటిని, హోదాను, పరిగణలోకి తీసుకుని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు విధులను కేటాయించాలని అన్నారు. విధులలో సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని కోరారు. వంద శాతం అంగవైకల్యం కలవారికి, గర్భిణి స్త్రీలకు, చిన్న పిల్లల తల్లుల వంటి ఉద్యోగులకు జనగణన విధులనుండి మినహాయింపును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ఉపాధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి, కార్యదర్శులు గుగులోతు సంతు, ఇ.రామనాదం, ఆడిట్ కమిటీ కన్వినర్ యు.వెంకటస్వామి, ఆర్.ప్రవీన్, ఎ.సామా, ఇ.యాకయ్య పాల్గొన్నారు.

## గూడూరు పరిధిలో ఆదర్శగ్రామాలు

**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత గ్రామ భద్రతపై చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం రెండు మండలాల్లో విశేష ఫలితాలను సాధించింది కొత్తగూడ గంగారం మండలాలకు చెందిన గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రజల్లో అవగాహన పెంపోందించారు. కొత్తగూడ మండలంలోని పెగడపెల్లి గ్రామం గంగారం మండలంలోని బావురుగొండ గ్రామాల్లో బైక్‌పై ప్రయాణించే వారందరూ 100 శాతం హెల్మెట్ వినియోగాన్ని సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ఈ చర్య కీలకంగా మారింది. అదేవిధంగా గ్రామాల్లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో నేరాల నియంత్రణ తోడు ప్రజల్లో భద్రతాభవం పెరిగింది. ఈ ఆదర్శ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసిన గ్రామ సర్పంచ్‌లను గూడూరు సిఐ వి.వినయ్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర గ్రామాలు కూడా ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకోని 100 శాతం హెల్మాట్ వినియోగం పూర్తి స్థాయి సిసిటివి వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి కొత్తగూడ ఎస్సై రాజుకుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను రద్దు చేయాలని కండ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని కార్మికుల నిరసన

**ప్రజాపక్షం/గార్ల :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సిఐటియు జిల్లా అధ్యక్షడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేసారు. కేంద్ర కార్మిక సంఘాల జేయేసి ఇచ్చిన పిలుపుతో బుదవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ కూడలిలో నల్ల రిబ్బన్లు కండ్లకు కట్టుకుని కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉన్న కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయమంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేసే విదంగా లేబర్ రోడ్‌లను అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు గుణపాటం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ సిపిఎం అనుబంద ప్రజా సంఘాల నాయకులు కె.ఈశ్వర్‌లింగం. ఎ.వీరస్వామి, వి.వెంకటేశ్వర్లు, ఎం.నాగమణి, సిహెచ్.ఎల్లయ్య, ఇస్తారీ, సర్వర్, మల్లయ్య, ప్రవీణ్, పద్మ, సుజాత, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.